

యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు : యుటిఎఫ్ జిల్లా నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా వి.వి.శేషులు, జి.వి. చలపతిశర్మ ఎన్నికయ్యారు. ఆదివారం నగరంలోని జెవిఎస్ ట్రస్ట్‌లో యుటిఎఫ్ జిల్లా 48వ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జి.వి. చలపతిశర్మ అధ్యక్షత వహించారు. ఈ సమా వేశంలో కార్యదర్శి నివేదికను వి.వి.శేషులు, ఎ.మురళీధర్ ఆర్థిక నివేదికను, బి.శివప్రసాద్ జిల్లా కుటుంబ సంక్షేమ సంఘం ఆడిట్ నివేదికలను ప్రవేశపెట్టారు. అనంతరం రాష్ట్ర శాఖ నుంచి జిల్లాకు విచేసిన వి.సురేష్ నూతన కార్యవర్గ ఎన్నికకు అధికారిగా వ్యవహరించారు. నూతన కార్యవర్గ ఎన్నిక సభ్యులు సహకారంతో ఏకగ్రీవంగా ప్రకటించారు. యుటిఎఫ్ జిల్లా కమిటీ గౌరవాధ్యక్షులుగా కె.వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులుగా ఎం.సి అచ్చయ్య, ఎ.విజయకుమారి, కోశాధికారి ఎ.మురళీధర్‌రావు ఎన్నికయ్యారు.

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వివి శేషులు, జివి చలపతి శర్మ

రాష్ట్రంలోనే మంచి ఆహారానికి పెట్టింది పేరు సింహపురి.. ఇక్కడ ప్రతి వంటకి ప్రత్యేకత ఉంది. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి ఇక్కడ వచ్చేవారు ముందుగా నెల్లూరు నగరంలోని ప్రముఖ హోటల్లకు వెళ్లి లొట్టలేసుకొని భోజనం చేస్తారు. మాంసాహారం భోజనానికి మంచి పేరుంది. తొలి నాళ్లలో ప్రారంభించిన మురళి కృష్ణ 70 హోటల్‌కు మంచి పేరుంది. ఇటీవల డాబాల పేరుతో విచ్చల విడిగా వచ్చాయి. రెస్టారెంట్లు భారీగా వెలిశాయి. నెల్లూరీయులు భోజన ప్రియులు. ప్రజలకు విషాహారం పెట్టి, కోట్లకు కోట్లు దొచుకుంటున్నారు. భోజన ప్రియులను రోగాల పాలు చేస్తున్నారు. శనివారం నగరంలోని మురళీకృష్ణ హోటల్లో మున్సిపల్ హెల్త్ అధికారి దాడులు చేశారు. చర్యలు తీసుకునే క్రమంలో వైసిపి ప్రజా ప్రతినిధి ఒకరు అడ్డుపడినట్లు తెలిసింది. ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సింది పోయి. వారికి అధికారపార్టీ నేతలు వత్తాసు పలకడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలకు విషాహారం..!

-రెస్టారెంట్లు, డాబాల్లో మోసం
-మురళీకృష్ణ హోటల్లో దుర్గంధ ఆహారం
-వైసిపి నేత జోక్యంతో చర్యలకు బ్రేక్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు భోజనం అంటే మహా క్రేజ్ ఉంది. శాఖాహారానికి కోమల, మాంసాహారానికి మురళీకృష్ణ పెట్టింది పేరు. నెల్లూరు చేపల పులుసుతోపాటు, మాంసం, చికెన్ వంటకాలు మంచి రుచికరంగా ఉంటాయి. ఇటీవల నెల్లూరు నగరం తోపాటు, చుట్టుపక్కల పంజాబీ డాబాలు, రెస్టారెంట్లు, హోటళ్ల వచ్చాయి. నెల్లూరీయులు భోజన ప్రియులు కావడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ హోటళ్లు పెడుతున్నారు. గత కొన్ని రోజులుగా మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారులు వరుసదాడులు నిర్వహిస్తున్నారు. పేదలు నడుపుకొనే చికెన్ పకోడ షాపులపై దాడులు నిర్వహించి సీజ్ చేశారు. కుళ్లింది.. ఫ్రిజ్‌లో పెట్టింది... రోజుల తరబడి పురుగులు పట్టిన మాంసాన్ని అధికారులు గుర్తించారు. చిన్న చిన్న హోటళ్లు ప్రతి రోజు మాంసం తెచ్చుకొని వినియోగించుకోవచ్చు. కాని కొందరు చనిపోయిన కోళ్లను తక్కువ ధరలకు కొనుగోలు చేసుకుంటున్నారు.

ఫ్రిజ్‌లో నిల్వ ఉంచిన మాసం

చెన్నయ్, బెంగళూరు ప్రాంతాల నుంచి తక్కువ ధరలకు మాంసం వస్తుండడంతో చిన్న, పెద్ద రెస్టారెంట్లు భారీగా కొనుగోలు చేసి, ఫ్రిజ్‌లో దాచిపెడుతున్నారు. ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో పురుగులు పట్టిన పరిస్థితులు ఉన్నాయి. ఇదే అధికారుల దాడుల్లో బయటపడింది. నెల్లూరీయులు కుటుంబాలకు కుటుంబాలు రెస్టారెంట్లకు వెళ్లి భోజనం చేస్తారు. పిల్లలు అడిగింది తీసిస్తారు. అలాంటి చోట్ల తెలియకుండా పాడైన చికెన్‌ను బోజన ప్రియులకు వంటి వడ్డిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమని వైదులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో నగరంతోపాటు జిల్లా వ్యాపితంగా చికెన్ పకోడ షాపులు, మద్యం షాపుల వద్ద చికెన్ షాపుల్లో మసాలలు పెట్టి తాగుబోతులకు అమ్మేస్తున్నారని తెలుస్తోంది. ఈ విషాహారం వల్ల పిల్లలు, వృద్దులు ఆనారోగ్యానికి గురైతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ అధికారులు తరుచు దాడులు చేసి, ఇలాంటి వాటిని అరికట్టాల్సి ఉంది. అప్పుడప్పుడు దాడులు నిర్వహిస్తు న్నారు. దాడులు చేసిన ప్రతిసారి అక్రమాలు బయటపడుతున్నాయి. చర్యలు నామమాత్రంగా ఉండడంతో మళ్లీ షరా మాములుగానే మిగిలి పోతున్నాయి...

విజిలెన్స్ అధికారులతో గొడవపడుతున్న మురళీకృష్ణ యాజమాన్యం

మురళీకృష్ణలో దుర్గంధ ఆహారం..చర్యలకు బ్రేక్

నెల్లూరు నగరంలోని ప్రతిష్టాత్మక మురళీకృష్ణ హోటల్‌ను గోసు గోపాలయ్య ప్రారంభించారు. నెల్లూరు రుచులను అనేక ప్రాంతాలకు పరిచయం చేశారు. ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చే ప్రతి ఒక్కరు మురళీకృష్ణ హోటల్‌కు వెళ్లి నచ్చిన భోజనం చేసేవారు. శనివారం కార్పొరేషన్ హెల్త్ అధికారి వెంకటరమణ దాడులు చేశారు. అక్కడ పరిస్థితులు చూసి ఆశ్చర్యపోయారు. కేజీలకు కేజీలు చేపలు,చికెన్, మటన్ ఫ్రిజ్‌లో పెట్టడాన్ని చూశారు. కొన్ని దుర్వాసనరాగా, మరికొన్ని పురుగులు పట్టినట్లు గుర్తించారు. వండిన కూరలు సైతం ఫ్రిజ్‌లో నిల్వ ఉంచడం గమనించారు. ఇంత నీచమైన పనులు చేసిన మురళీకృష్ణ యాజమాన్యానికి రూ 1 ల క్ష ఫైన్ విధించి, సీజ్ చేయడానికి ప్రయత్నాలు చేశారు. ఇంతలో వైసిపి ప్రజాప్రతినిధి ఒకరు చర్యలకు అడ్డుపడినట్లు తెలుస్తోంది. సీజ్ చేయవద్దని, వదిలేయాని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడుతున్న ఇలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని చెప్పాల్సిన అధికార పార్టీ నేత ఇలా ఒత్తాసు పలకడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హోటల్‌కు నోటీసులు జారీ చేసి, ఫైన్‌కు సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. ఇలాంటి హోటల్‌ను సీజ్ చేస్తే, తప్పుచేసేవారు బయపడే పరిస్థితులు ఉంటాయి. పనిచేసే అధికారుల చేతులకు బంధాలుగా నేతలు మారడం పట్ల అంతా విస్మయం చెందు తున్నారు. ప్రజలే తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితులు కనిపి స్తున్నాయి.

దుర్గంధం వెదజల్లిన కూర

నేడు 'స్పందన'

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమీషనర్ హరిత పిలుపు నిచ్చారు. నేడు నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగే స్పందన వేదికలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ కమీషనర్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 9:30 నుంచి 10:30 వరకు 0861-2355678 నెంబరుకు ఫోన్ ద్వారా సుదూర ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చు అన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఆటో కార్మిక సంఘం నాయకులు

నేడు ఆటో కార్మికుల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

ఆటో కార్మికులపై ఈ చలానాలు, జరిమానాల పేరు పోలీసుల వేదింపులు ఆపివేయాలని డిమాండ్ చేస్తూ ఆటో కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తూ నేడు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆ యూనియన్ నాయకత్వం ప్రకటించింది. ఆదివారం ఆ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల న్యాయమైన సమస్యను జిల్లా అధికారులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ చేస్తున్న నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆటో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆర్‌టిసి, కొత్తూరు, డైకాస్‌రోడ్డు, బుజబుజనెల్లూరు, అయ్యప్పగుడి, చంద్రబాబు నాగర్, డిమార్టు సెంటర్, ఉమ్మారెడ్డిగుంట, వి.ఆర్.సి ఆటో స్టాండ్ల వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి ఎం.సుధాకర్ నాల్గొన్నారు.

తడిచిన ధాన్యం కొనుగోలు చేస్తాం..!

○తప్పు చేశారు... అందుకే పార్టీ చర్యలు
○ఆ నేతలు వెళ్తే మాకు నష్టం లేదు..
○మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

ఇటీవల రాష్ట్రంలో అకాల వర్షం కారణంగా రైతుల పంట తడిచిందని, వారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎంగా జగన్మోహన్‌రెడ్డి వచ్చి తర్వాత రైతులు ఆనందంగా ఉన్నారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని, గత ప్రభుత్వం రైతులకు నిలిపేసిన నిధులు చెల్లించినట్లు తెలిపారు. ఇటీవల అకాల వర్షంతో కొందరు రైతులు నష్టపోయారని, నష్టం అంచనాలు తయారు చేస్తు న్నామన్నారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు, పరిహారం అందించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన జిఒలు తెలుసుకోకుండా కొందరు ప్రభుత్వంపై నిందలుమోపుతున్నారన్నారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు ఎదుర్కోవడం తమకు కొత్త అని, అందువల్ల కొన్ని ఇబ్బందులు వచ్చాయన్నారు. గతంలో యుటిఎఫ్, పిడిఎఫ్‌కు వైసిపి మద్దతు ఇచ్చిందన్నారు. ఇప్పుడు

మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

పోటీచేయడం, ఓటు వేసే విధానం తెలియని కారణంగానే నష్టం జరిగిందన్నారు. తొలి ప్రాధాన్యత ఓటుతో టిడిపి గెలవలేదని, రెండో ప్రాధాన్యత ఓటుతోనే గెలిచిందన్నారు. ఇదేదో పెద్ద విజయం అన్నట్లు టిడిపి సంబరాలు చేసుకుంటుందన్నారు. టిడిపికి ఇవే చివరి విజయోత్సవాలని పేర్కొన్నారు. ముగ్గురు ఎంఎల్‌ఎలు పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటు వేశారని, అందుకే పార్టీ సస్పెండ్ చేసిందన్నారు. తమ వద్ద పూర్తి ఆధారాలున్నాయని, అందులో భాగంగానే చర్యలు తీసుకున్నామన్నారు. వైసిపిలో నేతలు పోయిన మాత్రం నష్టం లేదన్నారు. జగన్ మోహన్‌రెడ్డి వల్లే ఎంఎల్‌ఎలు గెలిచారన్నారు. ఒక్క నాయకుడు పోతే మరికొంత మంది నాయకులను పార్టీ తయారు చేస్తుందని మంత్రి తెలిపారు. పార్టీలో జరిగిన ఇబ్బందులను అధిగమిస్తామని ఆయన తెలిపారు.

శ్రీకాంత్‌కు బాలకృష్ణ అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : ప్రముఖ సినీ హీరో, ఎంఎల్‌ఎ నందమూరి బాలకృష్ణను తూర్పు రాయలసీమ పట్టభద్రుల టిడిపి ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ తన కుటుంబ సభ్యులతో ఆదివారం హైదరాబాద్‌లోని సినీ స్టూడియోలో మర్యాద పూర్వకంగా కలిశారు. బాలకృష్ణను సన్మానించారు. అనంతరం వారిద్దరూ ఎంఎల్‌సి ఎన్నికలు జరిగిన విధానాన్ని గురించి చర్చించుకున్నారు. ఈ సంద ర్భంగా హీరో బాలకృష్ణ ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాం త్‌ను అభినందించారు. బాలకృష్ణ మాట్లాడుతూ శ్రీకాంత్ ఘనవిజయంతో పార్టీలో నూతనోత్సవం ఉప్పొంగిందన్నారు. శ్రీకాంత్ లాంటి ఉత్సాహ వంతులైన యువకులు టిడిపికి అవసరమన్నారు.

రాబోవు ఎన్నికల్లో పార్టీ విజ యానికి మరింత కృషి చేయాలని శ్రీకాంత్‌కు సూచించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ తన విజయం కోసం బాలకృష్ణ చేసిన సహాయం మరు వలేనిదన్నారు. ఆయనను కలవడం సంతోష కరంగా ఉందన్నారు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గొట్టిపాటి హరికృష్ణ పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు

ప్రజాశక్తి -పొదలకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలో 50 దేవాలయాలు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని, ఇప్పటికే 28 ఆలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి నిధులు మంజూరయ్యాయని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మహమ్మదాపురంలో ఆదివారం ఆయన రాధాకృష్ణ మందిరం నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాట్లాడుతూ ఒక్కో ఆలయ నిర్మాణానికి రూ. 10 లక్షల వంతున 28 ఆలయాల నిర్మాణానికి రెండు కోట్ల 80 లక్షల రూపాయలను టీటీడీ నిధులను మంజూరు చేసిందని తెలిపారు. నిధులు మంజూరు చేయించిన టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ,ఈవో ధర్మారెడ్డి లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వైసిపి మండల నాయకులు జి. గోపాల్ రెడ్డి, కె.చిన్న బ్రహ్మయ్య, చంద్రశేఖర్ రెడ్డి, ఏనుగు శశిధర్ రెడ్డి, సురేష్ కుమార్ రెడ్డి, బొడ్డు. నరసింహులు ఉన్నారు.

చెరువు సమస్యకు పరిష్కారం : కాకాణి

ప్రజాశక్తి -వెంకటాచలం : సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కామినేని చెరువు పరిధిలోని ఎగువమిట్ట, పుంజులూరుపాడు, గుడ్లూరువారి పాలెం గ్రామాలకు చెందిన సాగుదారుల రైతుల సమస్యను నెరవేర్చడం ఎంతో ఆత్మ సంతృప్తినిచ్చిందని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సర్వేపల్లి నియోజక వర్గం, వెంకటాచలం మండలం లోని పుంజులూరుపాడు గ్రామం పోర్టు రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో కామినేని చెరువు పరిధిలోని ఎగువమిట్ట, పుంజులూరుపాడు, గుడ్లూరువారి పాలెం గ్రామాలకు చెందిన 313 మంది సాగుదారుల రైతులకు 320 ఎకరాలకు సంబంధించిన సాగుదారు ధ్రువీకరణ పత్రాలను మంత్రి కాకాణి పంపిణీ చేశారు. నెల్లూరు ఆర్‌డిఒ మాలోల, వెంకటాచలం తహశీల్దార్ కృష్ణ, ఎంపిడిఒ సుస్మిత, ఉప ఎంపిపి కోదండరామిరెడ్డి మాజీ జెడ్పిటిసి మండల వెంకట శేషయ్య, భాస్కర్ నాయుడు మోహన్ నాయుడు, ఈపూరు మురళీధర్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి , రమణయ్య ఉన్నారు.

నేడు 'ఆసరా' నిధులు జమ

ప్రజాశక్తి -కందుకూరు :ఎంఎల్‌ఎ మానుగుంట మహీదర్ రెడ్డి చేతుల మీదుగా నేడు మధ్యాహ్నం 2:00 గంటల నుండి కందుకూరు మండలానికి చెందిన స్వయం సహాయక సంఘాలకు మండల రెవిన్యూ కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత సాయం పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ మేరకు ఎంఎల్‌ఎ కార్యాలయం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది.

మహీధర్‌రెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ, వెంకటాద్రిపాలెం గ్రామ భూ సమస్యపై శుక్రవారం అసెంబ్లీలో చర్చించిన శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డిని ఆదివారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఆ గ్రామ రైతులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని వినతి పత్రం ఎంఎల్‌ఎకు అందజేశారు.

వేతన ఒప్పందంపై చర్చ

ప్రజాశక్తి -ఉలవపాడు :మండలంలోని కరేడు ర్యాంపు లోని పిటిపి ఫ్యాక్టరీ కార్మికులకు నూతన వేతన ఒప్పందం విషయంపై చర్చించేందుకు ఆదివారం వేరు వెంకటేశ్వర స్వామి గుడి వద్ద జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడారు. సీఐటీయూ ఉలవపాడు మండల అధ్యక్షులు వాకాల తారెడ్డి తోపాటు పిటిపి యూనియన్ ఆఫీస్ బేరర్లు, కార్మికులందరూ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జివిబి కుమార్

పోకూరులో ఆధార్ కేంద్రం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మండలంలోని పోకూరు గ్రామంలో ఈ నెల 27 నుండి 29వ తేది వరకు ఆధార్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఒ షేక్ రఫీక్ అహ్మద్ శనివారం తెలిపారు. ఈ కేంద్రంలో ఐదు నుండి 15 సంవత్సరాల వారికి ఆధార్‌కార్డు జారీ, చిరునామా, ఫొటో మార్పులు, ఆధార్‌కు ఫోన్‌నెంబరు లింకు, వేలిముద్రలు అప్‌డేట్ చేయడం వంటి సేవలను అందించనున్నట్లు చెప్పారు. మండలంలోని ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జిల్లాలో టిడిపికి పూర్వ వైభవం : గిరిధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో టిడిపి పూర్వ వైభవం తీసుకొస్తామని, రాబోవు ఎన్నికల్లో జిల్లాలోని పది నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులను గెలిపించుకొని తీరుతామని టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం నగరంలోని నర్తకీ సెంటర్‌లో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని టిడిపి సీనియర్ నాయకుల సూచనలు, ఆదేశాల మేరకు కార్యకర్తలందరిని సమన్వయం చేసుకొని ఒక సైనికుడిలా, కార్యకర్తలా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలంటే ఒక్క నారాచంద్రబాబు నాయుడు తోనే సాధ్యమౌతుందన్నారు. జిల్లా టిడిపి

ఎన్‌టిఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న గిరిధర్‌రెడ్డి

నాయకులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, నగర అధ్యక్షులు ధర్మవరపు సుబ్బారావు, మాజీ కార్పొరేటర్ కప్పిర శ్రీనివాసులు పాల్గొన్నారు.

'మట్టి' తరలింపుపై ఫిర్యాదు

కేసు నమోదులో జాప్యం - 'ఎస్ఐ' తీరుపై అనుమానం

ప్రజాశక్తి-వలేటివారిపాలెం

మండలంలోని అంకభూపాలపురం చెరువులో నుంచి ఇటుక బట్టీల నిర్వాహకులు అక్రమంగా మట్టిని తరలించారు. ఈ విషయమై ఈ నెల 18వ తేదీన ప్రజాశక్తిలో 'ఆగని మట్టి దందా' పేరుతో వార్త ప్రచురితమైంది. ఆ వార్తకు ఇరిగేషన్ అధికారులు స్పందించారు. ఆ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల ఎఇతో పాటు డిఇ విచారణ చేపట్టారు. అక్రమంగా నిల్వ చేసిన మట్టి కుప్పలను పరిశీలించారు. అనుమతి లేకుండా మట్టి తోలినట్లు నిర్ధారణకు వచ్చారు. మట్టి కుప్పలను చూసిన ఎఇ, అక్కడ ఈ మట్టి తమ అనుమతి లేకుండా తీసుకెళ్లడానికి లేదంటూ, తీసుకెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే ఎఇ అనధికారికంగా బట్టీ నిర్వాహకులవద్ద మామూళ్లు తీసుకొని, మట్టి తోలుకునేందుకు అనుమతులిస్తున్నట్లు తీవ్ర విమర్శలున్నాయి.ఎఇ తీరుపై అనుమానం వచ్చిన డిడి స్వయంగా వచ్చి పరిశీలించారు. మట్టి అక్రమంగా తోలినట్లు గ్రహించారు. ఎనిమిది మందిపై శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ శాఖ ఇఇకి కూడా ఫిర్యాదులు వెళ్లాయి.

'ఎస్ఐ' తీరుపై అనుమానం

ప్రభుత్వ ఖజానాకు సొమ్ము జమకాకుండా అక్రమంగా వ్యాపారులు మట్టి తోలారు. దీంతో ఇరిగేషన్ డిఇ చర్యన్ అంకభూపాలపురం చెరువును, తోలిన మట్టి కుప్పలను పరిశీలించారు. ఆయన విచారణలో నిజమని తేల్చి, మట్టి తోలిన ఎనిమిది మందిపై శుక్రవారం ఇరిగేషన్ డిఇ వలేటివారిపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు ఎస్ఐ కేసు నమోదు చేయలేదు. దీంతో ఎస్ఐ తీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మట్టి తోలిన వారిలో అధికార పార్టీకి చెందిన వారితో పాటు, అనధికార పార్టీకి చెందిన వారు సైతం

ఇటీవల మట్టి వద్ద బోర్డులు పెట్టిన ఇరిగేషన్ ఎఇ

ఉన్నారు. కేసు నమోదు చేయకుండా ఉండేందుకు ఎస్ఐపై ఒత్తిళ్ళు ఉన్నట్లు తెలుస్తోంది. డిఇ ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకున్న మీడియా ఎస్ఐను సంప్రదించింది. తమ శాఖ ఉన్నతాధికారులను సంప్రదించి కేసు నమోదు చేస్తామని శుక్రవారం ఎస్ఐ చెప్పారు. ఆదివారం వరకూ కూడా కేసు నమోదు చేయలేదు. మళ్లీ ఎస్ఐ సుదర్శన్ యాదవ్‌ను ప్రజాశక్తి సంప్ర దించగా విచారణ చేపడుతున్నట్లు, కేసు నమోదు చేయలేదని తెలిపారు. ఎస్‌పై పలు విమర్శలు ఉన్నారు. కేసు నమోదు చేయని విషయమై గుడ్లూరు సిఐ సుబ్బారావును వివరణ కోరగా, ఫిర్యాదు చేసిన విషయం తన దృష్టికి రాలేదని చెప్పారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని వివరించారు. ఉన్నతాధికారులు ఏం చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

'సోమిరెడ్డి' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి :టిడిపి సీనియర్ నేత, పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జన్మదినవేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. అల్లీపురంలోని ఆయన నివాసం ఉదయం నుంచి సందడిగా మారింది. జిల్లా నలుమూలల నుంచి ఆపార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. గజ మాలలు, కేక్‌లు కట్ చేశారు. సర్వేపల్లి నియోజకవర్గం నుంచి యువత పెద్ద ఎత్తున స్కూటర్ ర్యాలీలుగా ఆయన నివాసానికి చేరుకున్నారు. వెంకటాచలం, అల్లీపురంలో భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 250 యూనిట్లు ఆయన అభిమానులు రక్తం ఇచ్చారు. గొలగమూడికి చెందిన పార్టీ నేతలు వికలాంగులకు అన్నదానం చేశారు. ఇటీవల గ్రాడ్యుయేట్ ఎన్నికలు, ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి విజయంతో ఆ పార్టీ నేతలు, కార్యకర్తల్లో కొత్త జోష్ కనిపించింది. బాణాసంచకాల్చారు, ఫ్లెక్సిలు ఏర్పాటు చేశారు.

కందుకూరు:టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కందుకూరులోని టిడిపి కార్యాలయంలో ఆదివారం కేక్ కట్ చేసి, ఇద్దరు నేతలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఉన్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నెల్లూరు నగరం పరిధిలో అల్లీపురం గ్రామంలోని వారి స్వగృహంలో ఆదివారం సోమిరెడ్డిని కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఉన్నారు.

తోటపల్లిగూడూరు :మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తోటపల్లిగూడూరు మండలం టీడీపీ కన్వీనర్ సన్నారెడ్డి సురేష్ రెడ్డి, బొమ్మి సురేంద్ర, సోమిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి,వరిగొండ చినబాబి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొణతం రఘుబాబు, సర్పంచ్ ఇంగిలేల వెంకట చైతన్య కుమార్, ముత్యాలు శ్రీనివాసులు, మన్నెం జితేంద్ర గౌడ్ తదితరులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. సోమిరెడ్డి జన్మదిన వేడుకలు ఎంతో కోలాహలంగా సాగాయి. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పుట్టిన రోజు సంబరాలకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. యువత బైక్ ర్యాలీలు, బాణసంచా మోతల నినాదాలతో హోరెత్తించారు.భారీ కేకును కట్ చేసి ఆనందం పంచుకున్నారు. సోమిరెడ్డికిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ఇటువంటి పుట్టిన దినోత్సవ వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు అందజేసిన వారందరికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆశీర్వదించారు.

నెల్లూరులో...

కందుకూరులో...

ఖాజావలి ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి -కందుకూరు : విశ్రాంత ఎఎస్‌బ్యూఒ ఖాజావలి సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సంక్షేమం కోసం అవిశ్రాంతిగా పని చేశారని పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం ఆయన వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడారు. ఈ సభకు వర్ధంతి సభకు ఐయఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ మోహన్ అధ్యక్షత వహించారు. తొలుత ఖాజావలి చిత్రపటానికి రిటైర్డ్ టీచర్, ఏపీటి యఫ్ నాయకులు ఆర్ హరిబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. బాలబ్రహ్మం, వార్డెన్ రమేష్, అడ్వకేట్ గౌడపేరు కోటేశ్వరావు, టీచర్‌లు పోతులూరయ్య, శిరోమణి, కొండలరావు, ఆదాము, మాలకొండయ్య, సంపూర్ణ, నాయకులు కిషోర్, మహేష్ పాల్గున్నారు.

కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి -కందుకూరు :స్థానిక ఆర్‌టిసి బస్టాండ్‌లో ఆంధ్ర కేసరి సేవా సమితి ద్వారా విరాళాలు సేకరించి బహుకరించిన కుర్చీలను 1973-74 సంవత్సరం కందుకూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పది చదివిన పూర్వ విద్యార్థుల బ్యాచ్ ద్వారా బ్యాచ్‌లోని మిత్రులు దుబాయ్ రాముడు, రామ రామమూర్తి, కాళిదాసు సత్యనారాయణ ప్రభుల ద్వారా వారి తల్లి తండ్రుల జ్ఞాపకార్థం బహుకరిం చారు. సిహెచ్ వీరబాబు, వి. ప్రసూన, ఆర్‌టిసి డ్రైవర్ డిఎస్ బాబు ఎడిసి కోటేశ్వర్లు తదితరులు మొత్తం 10 కుర్చీలను ఆర్‌టిసి డిఎం పెద్దన్న శెట్టికి టిఆర్ఆర్ పి. జి. డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం రవికుమార్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమానికి అదే విద్యా సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అసోసియేషన్ తరపున, ముచ్చేలి. ఉమా మహేశ్వరరావు, ఏకాంబరం. సత్యనారాయణ, ఆంధ్ర కేసరిసేవాసమితి అధ్యక్షులు మంచిరాజు మురళీ, జనరల్ సెక్రటరీ ఇప్పగుంట సుబ్రహ్మణ్యం, కాకర్ల రాజగోపాల్, గణపతిరాజు శేషగిరిరావు, మన్నెపల్లి ప్రసాదరావు, గాదిరాజు. నాగరాజు, దాతలు ద్వారకా హొటల్ పూర్ణ, వీరబాబు ఆర్‌టిసి అసిస్టెంట్ మేనేజర్ శ్యాంప్రసాద్, సిబ్బంది, పద్మారావు పాల్గొన్నారు.

కుర్చిలు బహూకరిస్తున్న దృశ్యం

ఎంఎల్‌సికి ఘన స్వాగతం

రాపూరు : స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికై తొలిసారిగా రాపూరు కి వచ్చిన మేరిగ మురళీధర్ వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. పెట్రోల్ బంక్ నుండి సివికే ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు అడు గడుగునా హారతు లతో ప్రజలు నాయకులు స్వాగతం పలికారు.. వెంకటగిరి నియోజవకవర్గ వైసిపి సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాప కన్ను మధు రెడ్డి పాప కన్ను దయాకర్ రెడ్డి జెసిఎస్ కన్వీనర్ బంధువులు నారాయణరెడ్డి శ్రీ కి రెడ్డి శశి రెడ్డి నెల్లూరు రవీంద్ర రెడ్డి బత్తిన పట్టాభి రామిరెడ్డి కేతు సుబ్బారెడ్డి, కలపాటి మధుసూదన్ రెడ్డి బొడ్డు మధుసూదన్ రెడ్డి రేవూరి వారి బాబు ఉన్నారు.

ఫ్యాన్ బహూకరణ

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :ఆలయంలో అన్నదానంకు వెళ్లే మార్గంలో భక్తులు గాల్వెన్‌షెడ్ల కింద వేచి ఉంటారు. ఆ సమయంలో వారికి గాలి సౌకర్యం కావాలి. ఈ నేపథ్యంలో నెల్లూరుకు చెందిన దాత కుంభం కొండయ్య, లక్ష్మమ్మ దంపతులు, వారి కుమారులు హరి, కొండయ్య కలిసి సుమారు రూ. లక్షకు పైగా వెచ్చించి పెద్ద ఫ్యాన్‌ను అందజేశారు. ఆలయ అధికారి కెబి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆ ఫ్యాన్‌ను ప్రారంభించారు.

ఫ్యాన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

'ఉపాధి'లో అవినీతిని వెలికితీస్తారా..!

ప్రజాశక్తి-సీతారామపురం

ఉపాధి హామీ పథకంలో జరిగే అవినీతిని అధికారులు వెలికితీస్తారా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. 2021-2022 ఆర్థిక సంవత్సరానికి గానూ చేపట్టిన ఉపాధి పనులపై ఇప్పటికే పంచాయతీల్లో ఆడిట్ బృందం తనిఖీలు చేపట్టారు. మరోవైపు తమను కాపాడాలంటూ నేతల చుట్టూ క్షేత్ర సహాయకులు ప్రదక్షిణలు చేస్తున్నట్లు సమాచారం. కొన్ని పంచాయతీల్లో మినహా మిగిలిన అన్ని పంచాయతీల్లో ఉపాధి పనులు మిషన్ల ద్వారా నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉపాధి పనులు జరుగుతున్న సమయంలో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కరువైనట్లు ఆరోపణలున్నాయి. కాసులు తీసుకొని అధికారులు రికార్డులు నమోదు చేసినట్లుగా విమర్శలున్నాయి. తద్వారా పనులకు వెళ్లిన అసలైన కూలీలు నష్టపోయి ప్రభుత్వం లక్ష్యం మాటలకే పరిమితం అవుతుంది. క్షేత్ర సహాయకులు, కాంట్రాక్టర్లు కూలీలతో ఒప్పందం కుదుర్చుకొని వారాంతపు కూలికి రూ.300 నుండి రూ.400 ఇచ్చి మిగిలిన నగదును స్వాహా చేస్తున్నారు. అంతేకాకుండా గత సామాజికలో సామాజిక పనికి బృందం అవినీతిని చూపించినా ప్రజా వేదికలో అధికారులు అవినీతిపై చర్యలు తీసుకోకపోవడంపై అప్పట్లో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అంతేకాకుండా ప్రజావేదిక మొదలైన గంటలోపే కార్యక్రమం ముగించడంతో సర్వత్ర విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజావేదికలో పాల్గొన్న అధికారులు రాజకీయ నేతల ఒత్తిళ్లకు, తాయిలాలకు లొంగి అవినీతిని కప్పిపుచ్చారని విమర్శలు వచ్చాయి. కనీసం ఈ సామాజిక తనిఖీల్లోనైనా ఉపాధి హామీలో జరిగిన అవినీతిని బయటపెడతారా లేదా రాజకీయ నేతలకు, కాసులకు తలొగ్గుతారా అనేది వేచి చూడాలి. వివరాల్లోకి వెళితే.. మండలంలోని 14 పంచాయతీల్లో ఆదివారం నుండి 12వ సామాజిక తనిఖీ ప్రారంభమైంది. 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి వరకు గల ఆర్థిక సంవత్సరానికి గానూ జరిగిన ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం వారి పనుల్లో నిమగ్నమయ్యారు. ఉపాధిహామీ అంటేనే అవినీతి పుట్ట అనే విమర్శలు వినిపిస్తున్న తరుణంలో ఆ పనులలో భారీగా అవినీతి జరిగినట్లు గతంలో వార్తలు రావడంతో మండలంలోని అందరి చూపు సామాజిక తనిఖీ పైనే ఉంది. ఈ సామాజిక తనిఖీల్లో ఎంత మొత్తంలో రికవరీ చూపిస్తారో అని సర్వత్రా ఆసక్తిగా రేకెత్తిస్తుంది. ఇదంతా గమనిస్తున్న మండల ప్రజలు సామాజిక బృందం వారైనా అవినీతిని బయటకు తీస్తారా లేదా రాజకీయ ఒత్తిళ్లకు లొంగి చేతులెత్తేస్తారా అని అనుకుంటున్నారు. పంచాయతీరాజ్ పనులకు సంబంధించి అక్కడక్కడా కొన్ని సిసి రోడ్లు మినహా మొత్తం సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు వంటి భవన నిర్మాణాలు ఉన్నాయి. మండలంలో 2021-2022 ఆర్థిక సంవత్సరంలో సుమారు 484 పనులకు గానూ దాదాపు రూ.9 కోట్లు ఖర్చు చేసినట్లు అధికారులు తెలుపుతున్నారు. మొత్తంగా 2021-2022 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి పనులకు గానూ సుమారు 5 కోట్ల 50 లక్షల రూపాయలు, పంచాయతీ రాజ్‌లో సుమారు 3 కోట్ల14 లక్షలు, ఆర్డబ్ల్యూఎస్ పనులకు 12 లక్షలు, కాంపౌండ్ వాల్ పనులకు లక్ష 24 వేల రూపాయలు మొత్తంగా సుమారు 9 కోట్ల 20 లక్షలు రూపాయలను ఉపాధి హామీ పనుల్లో ఖర్చు చేసినట్లు అధికారులు లెక్కలు చూపుతున్నారు. అందులో సుమారు 4.90 కోట్ల రూపాయలు కూలీలకు ఖర్చు చేసినట్లు మిగిలిన 4.12 కోట్ల రూపాయలు మెటీరియల్ కోసం ఖర్చు చేసినట్లు ఉన్నాయి. మండలంలో ఉపాధి పనులు మిషన్ల ద్వారా చేస్తుండడంతో గతంలో ఎన్నో కథనాలు వెలువడ్డాయి. కూలీలకు వచ్చిన వారాంతపు నగదులో కూలీలకు రూ.300 లేదా రూ.400 ఇచ్చి మిగిలిన నగదును పనులు చేయించే కాంట్రాక్టర్లు స్వాహా చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్వాహా చేసిన నగదులో క్షేత్ర సహాయకులు ముఖ్యభూమిక పోషిస్తున్నారని ఆరోపణలున్నాయి. కూలీలకు కేటాయించిన 4.90 కోట్ల రూపాయలలో కనీసం రూ.2 కోట్లు కూడా కూలీలకు అందలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సామాజిక తనిఖీ బృందం గ్రామాల్లో విచారించి, పనులను పరిశీలించి ఎంత అవినీతి బయటకు తీస్తారో వేచి చూద్దాం.

ఆత్మకూరు రాజకీయాలపై చర్చ

సిపిఎం నాయకులతో మాట్లాడుతున్న కన్నబాబు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పట్టణంలోని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సంధాని ల్యాబ్ వద్ద శనివారం రాత్రి టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరి మురళీ కన్నబాబు కొంతసేపు ఆత్మకూరులో జరుగుతున్న రాజకీయ విశేషాలు కొంతసేపు ఇష్టాగోష్టిగా మాట్లాడుకున్నారు. ఆ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి పట్టభద్రుల ఎంఎల్‌సి గెలవడానికి పిడిఎఫ్ అభ్యర్థులకు ఓటు వేసినవారు రెండవ ఓటుగా వేయడం వల్లే తమ అభ్యర్థి గెలిచారని అందుకు కృషి చేసిన సిపిఎం నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఆత్మకూరులోని ప్రజా సమస్యలపై టిడిపి స్పందన సరిలేదని ఈ సందర్భంగా అక్కడే ఉన్న సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సంధాని, కన్నబాబుతో తెలపగా దీనిపై ఆయన స్పందిస్తూ పట్టణ ప్రజా సమస్యలపై కార్యాచరణ రూపొందించడం పార్టీలకు అతీతంగా తాను తప్పకుండా పాల్గొంటానని కన్నబాబు తెలిపారు. అలాగే మరికొన్ని పట్టణ సమస్యలు పలు ఆసక్తికర అంశాలు వీరి మధ్య చోటుచేసుకున్నాయి.

నేటి నుండి రివ్యూ సమావేశాలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ఆత్మకూరు శాసనసభ్యుల ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాల్లో త్వరలో గడప గడపకు మన ప్రభుత్వం రివ్యూ సమావేశాలు నిర్వహిస్తామని ఎంపిడిఒ సి.శ్రీనివాసులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కేత వేణుగోపాల రెడ్డి ఆధ్వర్యంలో ఈ గడప గడపకు మన ప్రభుత్వం రివ్యూ సమావేశాలు నిర్వహిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం 3గంటలకు, వెన్నవాడ, మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు, వాశిలి 4గంటలకు నువ్వూరుపాడులో సంబంధిత గ్రామ సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశానికి అందరూ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

'బొందిలి' సంఘం నేతల సమావేశం

ప్రజాశక్తి-అల్లూరు : మండలంలోని ఇస్కపల్లి గ్రామంలో ఆదివారం బొందిలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం పట్టణ అధ్యక్షుడు నాగరాజుసింగ్ మాట్లాడుతూ బిసి జాబితాలో చేర్చాలని డిమాండ్ వ్యక్తం చేశారు. అలాగే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సంఘానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు. కృష్ణప్రసాద్‌సింగ్, బలిదేవ్‌సింగ్, రాజారామ్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.

నేటినుండి ఆధార్‌కార్డు స్పెషల్ డ్రైవ్

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్ : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం నుంచి ఆధార్ కార్డు ఆత్మకూరు మండలంలోని మూడు గ్రామాల్లో ప్రత్యేక సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఒ సి.శ్రీనివాసులు ప్రకటనలో తెలియజేశారు. సోమవారం మండలంలోని వేర్పేయడవల్లో, మంగళవారం బోయిల చిరువెళ్ల, బుధవారం వాశిలి గ్రామంలోని సచివాలయం వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 0 నుంచి 5 సంవత్సరాల పిల్లలు, 10సంవత్సరాల పైబడిన ఆధార్ కార్డు కలిగిన వారు తప్పనిసరిగా వారి వివరాలను అప్‌డేట్ చేయించుకోవాలని ఎంపిడిఒ కోరారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కడనూతల గ్రామంలోని కావలి సుబ్రహ్మణ్యం గత కొంతకాలంగా పక్షవాత వ్యాధితో బాధపడుతున్నందున రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అతను ఆరోగ్య పరిస్థితి వివరించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.40వేల మంజూరు చేయించారు. మంజూరు చేయించారని కావలి మాజీ ఎంఎల్‌సి చైర్మన్ దేవరాల సుబ్రహ్మణ్యం ఆదివారం తెలిపారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పనుల ఒత్తిడి ఉన్నా గానీ స్వయంగా అందజేసే సమయం లేకపోవడం వలన తన ద్వారా ఈ మొత్తాన్ని అందజేసినందుకు బీద మస్తాన్ రావుకు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సమర్థవంతులను నియమించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఒక సమర్థవంతమైన నాయకుని అధిష్టానం నియమించాలని శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్లు రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉదయగిరి నియోజకవర్గంలో చాలామంది నాయకులు కార్యకర్తలు అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పార్టీలోనే మూడు, నాలుగు గ్రూపులతో దాదాపు నాలుగు సంవత్సరాలుగా నాయకులు, కార్యకర్తలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇక తమ నియోజకవర్గానికి ప్రజలలో పుంటూ, ప్రజలమధ్యలో తిరుగుతూ, ప్రజాసమస్యలు తీర్చే నాయకుడిని మా నియోజకవర్గానికి నాయకులుగా పార్టీ కార్యకర్తలుగా పనిచేస్తున్న వారికి పార్టీ అధిష్టానాన్ని కోరుకుంటున్నామని తెలిపారు.

ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-మర్రిపాడు : 30వ తేదీ నుండి శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అనుమతులు తప్పనిసరిని ఎస్‌ఐ వి.విశ్వనాథరెడ్డి ప్రకటనలో తెలియజేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు ముందుగా పోలీస్ స్టేషన్ లో తెలియజేసి ఆత్మకూరు డిఎస్‌పి అనుమతి తీసుకోవాలన్నారు. వేడుకల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

టిబి రహిత సమాజానికి కృషి

జిల్లా క్షయ వ్యాధి నియంత్రణాధికారి డాక్టర్ వెంకటప్రసాద్

ఇంటర్వ్యూ

ప్రజాశక్తి-నెల్లూరు

టిబి వ్యాధి అంటే ప్రజలు తీవ్ర భయాందోళనలకు లోనవుతారని, టిబి రహిత సమాజ నిర్మాణానికి ప్రభుత్వం తగువిధంగా కృషి చేస్తుందని జిల్లా క్షయ వ్యాధి నియంత్రణాధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. వైద్యశాస్త్రం వేగంగా అభివృద్ధి చెంది అనేక వ్యాధుల నియంత్రణకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేందుకు పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లను ఆసుపత్రులల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన తరువాత ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యం అందజేసి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలో క్షయవ్యాధి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటుందో ఆయన మాటల్లో ...

ప్రశ్న. క్షయ వ్యాధి (టిబి) ఎలా వ్యాపిస్తుంది. ఆ వ్యాధి లక్షణాలు ఏమిటి..? చికిత్స విధానాలను అందుబాటులో ఉన్నాయా..?

జవాబు. రాబర్ట్ కాక్ అను శాస్త్రవేత్త 1882వ సంవత్సరంలో క్షయ వ్యాధికి కారణమైన 'మైకోబాక్టీరియమ్ ట్యూబర్ క్యులోసిస్' అను సూక్ష్మ జీవి కారణమని గుర్తించారు. ఈ సూక్ష్మ జీవి టిబి వ్యాధిగ్రస్తుడి నుంచి గాలి తుంపర్ల ద్వారా ఇతరులకు వ్యాపిస్తుంది. క్షయ వ్యాధిగ్రస్తుడు దగ్గినా, తుమ్మినా, చీదినా వెలువడే తుంపర్ల రూపంలో గాలిలో కలిసి చుట్టుపక్కల వారికి వస్తుంది. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, శరీర బరువు తగ్గిపోవడం, ఛాతీలో నొప్పి, గళ్లలో రక్తపు చారలు కనిపించడం అనేవి ప్రధాన లక్షణాలు. క్షయ వ్యాధి నిర్ధారణకు పరీక్షలు, టి.బి. నిర్ధారణ అయిన అనంతరం నివారణకు మందులు ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందజేస్తుంది. ఈ వ్యాధి నివారణకు 6 నుంచి 8 నెలలు మందులు వాడాలి. ఈ మందులు వాడటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అటువంటి సమయంలో (షార్టర్ రెజిమెన్ లేదా ఆల్ ఓరల్ లాంగర్ రెజిమెన్) క్రమం తప్పకుండా 9 నుంచి 24 నెలలు మందులు వాడాల్సి ఉంటుంది.

ప్రశ్న. క్షయ వ్యాధికి గురైన వారు వైద్య చికిత్సలు పొందేందుకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంది. జిల్లాలో ఏయే ప్రాంతాల్లో క్షయ వ్యాధి నివారణకు చికిత్సలు అందజేసే కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసింది..?

జవాబు. టి.బి. వ్యాధితో బాదపడుతుండే వారికి వైద్య చికిత్సలు అందజేసేందుకు, మందులు పంపిణీ చేసేందుకు జిల్లాలో 13 ప్రాంతాల్లో నెల్లూరు-1, నెల్లూరు-2, ఆత్మకూరు, కోవూరు, కావలి, రాపూరు, ఉదయగిరి, బుచ్చి, వింజమూరు, ఇందుకూరుపేట, పొదలకూరు, వెంకటాచలం, కందుకూరు ప్రాంతాల్లో టిబి యూనిట్లను ఏర్పాటు చేసింది. టి.బి. వ్యాధి నిర్ధారణ చేసేందుకు జిల్లాలో నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా క్షయ నియంత్రణ కార్యాలయం, ఆత్మకూరు, అనంతసాగరం, కావలి, కోవూరుపల్లి, అల్లూరు, కొడవలూరు, కోవూరు, రామతీర్థం, దొరవారిసత్రం, రాపూరు, సైదాపురం, మర్రిపాడు, ఉదయగిరి, రూరల్ నియోజకవర్గ పరిధిలో భక్తవత్సలనగర్ ప్రాంతంలో డామియన్ ఫౌండేషన్ వైద్యశాల, నారాయణ వైద్య కళాశాల, బుచ్చి, కలిగిరి, చిరమన, మొహ్మదాపురం, మనుబోలు, కోడూరు, కసుమూరు, వరిగొండ, ఇనమడుగు, తుమ్మలపెంట, దుత్తలూరు, జలదంకి, జొన్నవాడ 37 ప్రాంతాల్లో గళ్ల పరీక్షా కేంద్రాలను వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసింది. గూడూరు ఏరియా వైద్యశాల, నగరంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో సిబినాట్, జీన్‌ఎక్స్‌పర్ట్ (క్యాట్రిడ్జ్ బేసిడ్ న్యూక్లిక్ ఆసిడ్ ఆమ్ప్లిఫికేషన్) పరీక్షలు అందుబాటులో ఉన్నాయి. జిల్లాలోని అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, జిల్లా ఆరోగ్య కేంద్రాల్లో, జిల్లా ప్రధాన వైద్యశాలలో ట్రూనాట్ పరీక్షా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి.

ప్రశ్న. క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించి సమాచారం అందజేసిన వారికి, డాట్ పద్ధతిన మందులు మింగించిన ఆశాలకు ప్రభుత్వం పారితోషకం అందజేస్తుందా..? టిబి వ్యాధితో బాధపడుతున్న వారు పౌష్టికాహారం తీసుకొనేందుకు ప్రభుత్వం ఆర్థికసాయం అందజేస్తుందా..?

జవాబు. ప్రభుత్వం 2018 నుంచి టి.బి. వ్యాధి నిర్ధారణ అయిన వారికి పౌష్టికాహారం తీసుకొనేందుకు ప్రభుత్వం డిబిటి ద్వారా ప్రతినెలా క్షయ వ్యాధిగ్రస్తుడి బ్యాంకు ఖాతాకు రూ.500లు 6 నెలలు నుంచి జమచేస్తుంది. డాట్ పద్ధతిన మందులు మింగించిన ఆశా కార్యకర్తలకు డి.ఎస్. టిబి ద్వారా రూ.1000, డిఆర్‌టిబి ద్వారా రూ.5వేలు అందజేస్తుంది. కెమిస్ట్, డ్రగ్గిస్ట్‌లు క్షయ వ్యాధిగ్రస్తుల సమాచారం ప్రభుత్వానికి అందజేస్తే రూ.100లు పారితోషకంగా అందజేస్తుంది. ప్రయివేట్ డాక్టర్స్ టి.బి. వ్యాధిగ్రస్తులను గుర్తించి సమాచారం అందజేస్తే రూ.500, చికిత్స విధానం సకాలంలో పూర్తి చేస్తే మరో రూ.500 పారితోషకంగా అందజేస్తుంది. 2022లో జిల్లాలో 3986 మంది పౌష్టికాహారం తీసుకొనేందుకు ఒక కోటి 29 వేల రూపాయలు రోగుల బ్యాంకు ఖాతాల్లో జమచేసింది.

ప్రశ్న. 2022లో ఎంత మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.. ఎంతమందికి టి.బి ఉన్నట్లు నిర్ధారణ అయింది.. క్షయ వ్యాధితో బాదపడుతున్న వారికి ఎంత మందికి హెచ్ఐవి పరీక్షలు నిర్వహించారు..?

జవాబు. 2022లో జిల్లాలో 26,48,737 మంది జనాభా ఉంటే ప్రభుత్వం 39,731 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించింది. అయితే వైద్య ఆరోగ్యశాఖ, స్వచ్ఛంద సంస్థల సంయుక్త కృషితో 40,102 పరీక్షలు నిర్వహించాం. 3,804 మందికి టి.బి.లక్షణాలు ఉన్నటు నిర్ధారణ అయింది. జిల్లాలో 2022లో 3,793 మంది టిబి వ్యాధిగ్రస్తులకు హెచ్ఐవి పరీక్షలు చేయగా 168 మంది హెచ్ఐవి పాజిటివ్‌లుగా నిర్ధారణ అయింది.

ప్రశ్న. జిల్లాలో ఎంత మంది మల్టీడ్రగ్ రెసిస్టెంట్ క్షయ వ్యాధిగ్రస్తులున్నారు. ఈ మందులు వాడటం వల్ల ఇప్పటి వరకు ఎంత మంది టిబిని జయించారు..?

జవాబు. జిల్లాలో 2022వ సంవత్సరంలో మల్టీడ్రగ్ రెసిస్టెంట్ మందులను వైద్యుల సలహాలు, సూచనల మేరకు 273 మంది తీసుకున్నారు. 264 మంది పూర్తి ఆరోగ్యవంతులుగా కోలుకున్నారు. చికిత్సలు ప్రారంభించే నాటికి 9 మంది మృతి చెందారు. 2021 చికిత్సలు 205 మంది తీసుకోగా 168మంది క్షయ వ్యాధిని జయించి పూర్తిస్థాయిలో ఆరోగ్యవంతులుగా ఆనందంగా జీవిస్తున్నారు.

దళితుడిపై దాడి అమానుషం

ప్రజాశక్తి-కావలి

దళితుడిపై అగ్ర వర్ణ పెత్తందార్లు దాడి చేయటం అమానుషం అని దాడిలో తీవ్రంగా గాయపడి ప్రవీణ్ కుమార్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పొంతగాని మాల్యాద్రిని ఆదివారం ఎపి వ్యకాసం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు పరామర్శించారు. లింగసముద్రం మండలం మెదర మీట్ల గ్రామానికి చెందిన పొంతగాని మాల్యాద్రి రోజు వారి కూలీ పనికి బైక్‌పై కావలికి వెళుతున్న సమయంలో మార్గం మధ్యలో కాపు కాసి రాజు వారి చింతలపాలెం వద్ద క్షురపాటి విజయ బాస్కర్‌రావు బైక్‌ను ఆపి విచక్షణ రహితంగా అత్యంత కిరాతకంగా మరణాయుధాల తో దాడి చేశారన్నారు. స్వాతంత్ర్య భారత దేశంలో దళితులై దాడులు అగడం లేని దళితులను పశువుల కంటే హీనంగా చూస్తున్నారని తెలిపారు. తోటి మానవులను ప్రేమించలేని క్రూర ఉన్మాదంతో కొట్టుకుపోతున్నారని, కులం అనే కుళ్లు మత్తు ఎక్కి దళితులపై మానత్వం మార్చి దళితులను అంటరాని వారికి చూస్తున్నారన్నారు. చట్టాలు ఎన్ని ఉన్నా దళితులపై దాడులు అగటం లేదని అగ్రవర్ణ పెత్తం దార్లు దళితుపై దాడులు సాగిస్తున్నారని దాడి చేసిన వారిపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ హత్య నేరం కింది కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు.

మేకపాటి దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజాశక్తి-వరికుంటపాడు

ఎంఎల్ఎ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న నాయకులు

మండలంలోని బస్టాండ్ సెంటర్లో వైసిపి నేతలు ఆదివారం ఎంఎల్ఎ మేకపాటి చంద్ర శేఖర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి వైసిపికి నమ్మకద్రోహం చేశాడని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసులకు ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

పోలీసులకు వైద్యం చేస్తున్న డాక్టర్

పోలీసుల ఆరోగ్య భద్రత కోసం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అభిరామ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రావణ్ కుమార్ అన్నారు. ఇటీవల ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ గుండెపోటు రావడం అది కూడా వైద్య చికిత్సకు అవకాశం లేనివిధంగా క్షణాలలో ప్రాణం కోల్పోవడం చాలా బాధాకరమని అభిరామ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రావణ్ కుమార్, ఎస్‌ఐ శివశంకర్‌రావులు అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని పోలీస్ సిబ్బందికి ఆయన గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు ముఖ్యంగా 50ఏళ్ల లోపు వాళ్లే గుండెపోటు వచ్చి చనిపోతున్న నేపథ్యంలో అన్ని మెగా హెల్త్ చెకప్‌లు లేకపోయినా కొన్ని బేసిక్ చెకప్‌లు చాలా అవసరం ప్రతి వ్యక్తి జీవితంలో ఏడాదికి ఒకసారి అయిన పరీక్షలు చేసుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. బిపి, సుగర్ ఉన్నవారు హెల్త్ చెకప్ చేసుకుంటూ వాటిని కంట్రోల్ చేసుకోవాలని ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. నడక, యోగా, ప్రాణాయం, చేయడంతో స్ట్రెస్ నుండి బయటపడవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి సమయానికి ఆహారం తీసుకోవడం వైద్య పరీక్షలు నిర్వహించుకోవడంతో విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని తెలిపారు. ఎస్ఐ శివశంకరరావు మాట్లాడుతూ సిఐ నాగేశ్వరరావు మరణం ఎంతో బాధకు లోనైయ్యామని తెలిపారు. ఎస్‌పి విజయరావు పోలీసు సిబ్బంది ఆరోగ్యం సంక్షేమం దృష్ట్యా ఎవరికి కూడా ఇలాంటి పరిస్థితి రాకూడదనే సకాలంలో వ్యాధిని గుర్తించి ప్రాణాలు కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఆత్మకూరు డివిజన్ పరిధిలో 11 పోలీస్ స్టేషన్లో ఉన్న సిబ్బంది అందరికీ కూడా గుండె సంబంధించిన వైద్య పరీక్షలు కొలెస్ట్రాల్ చికిత్సలు అన్నీ కూడా చేయాలన్నారు. ఈ మేరకు ఆత్మకూరు డిఎస్‌పి కోటారెడ్డి ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి అభిరామ్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డి.ఎస్.పి కోటారెడ్డి అభిరామ్ ఆసుపత్రి అధినేత డాక్టర్ శ్రావణ్‌కుమార్‌ను అడిగిన వెంటనే పెద్ద మనసు చేసుకొని మానవతా దృక్పథంతో పోలీసుల సంక్షేమ దృష్ట్యా లక్ష రూపాయలుపైన విలువైన వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నారని వారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నామన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన ప్రశ్నపత్రాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు 10వ తరగతి ప్రశ్నాపత్రాలు చేరాయని ఎంఇఒ షేక్ మస్తాన్‌వలీ పేర్కొన్నారు. ఆదివారం పోలీస్ స్టేషన్ జరిగిన ప్రశ్న పత్రాలను పరిశీలించి ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ నుంచి పోలీస్ స్టేషన్‌కు 10వ తరగతి ప్రశ్నాపత్రాలు వచ్చాయని ఎగ్జామినేషన్ చీఫ్‌లు, డిపార్ట్మెంట్ సిబ్బంది సహకారంతో పరీక్ష పత్రాలను భద్రపరిచినట్లు ఎంఇఒ తెలిపారు. ఏప్రిల్ 3 నుండి 15వ తేదీ వరకు జరిగే 10వ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మండల పరిధిలో ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సెయింట్ మేరీస్ స్కూల్, గండిపాలెంలోని జిల్లా పరిషత్, ఎపి రెసిడెన్షియల్ స్కూల్లలో 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఏప్రిల్ 3న 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ప్రశ్నాపత్రాలు ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల డిఒ సిహెచ్ రమణయ్య, మరో పాఠశాల డిఒ బి.కోటేశ్వరరావులు, ప్రశ్నాపత్రాల బాక్సులను పోలీస్ స్టేషన్లో పరిశీలించి సిబ్బంది సహకారంతో భద్రపరిచారు. పరీక్షా కేంద్రాల్లో నిర్వహించే పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలు అందినట్లు తెలిపారు.

'సంయుక్త' ఆధ్వర్యంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నెల్లూరు, కావలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో జి.వంశీ, బి.శ్రీనాద్, ఎన్.శ్రీరాం బ్రహ్మం, జె.గంగాధర్, బి.భాగ్యరాజ్, జి.అనీల్ కుమార్, ఎన్.నరేష్, జి.సుజన్, టి.శివ కుమార్, ఎం.క్రిష్ణ కిశోర్ దాతృత్వంతో తుఫాన్ నగర్లోని శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మూడో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బామా సుధాకర్‌రెడ్డి దాత భాగ్యరాజు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి బామా సుధాకర్‌రెడ్డి సంస్థకు రూ.12వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ వైద్యశిబిరంలో డాక్టర్ బెజవాడ రవికుమార్, డాక్టర్ సుధీర్‌కుమార్, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ఉమాచంద్, డాక్టర్ కర్నాటి.రోహిత్, డాక్టర్ నక్కా.రేవంత్ పాల్గొని పేదలకు వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న పేదలకు సంస్థ ద్వారా ఉచితంగా సుగర్ పరీక్షలు, రవి నర్సింగ్ హోమ్ వారి సహకారంతో బిపి, రక్త శాతం, బ్లడ్ గ్రూపుల పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్, డాక్టర్ కర్నాటి.రోహిత్ మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడో వైద్య శిబిరంలో పాల్గొన్న పేదలకు సుగర్ వ్యాధి, గుండె వ్యాధులపై ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. సంయుక్త సేవాసంస్థ ద్వారా నిర్వహిస్తున్న అనేక సేవలో భాగంగా ఈ వైద్య శిబిరం పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ప్రతిరెండు నెలలకు ఒకసారి నాల్గవ ఆదివారం జరిగే ఈ వైద్య శిబిరంలో పేద ప్రజలు పాల్గొని వైద్యసేవలు తీసుకోవాలని తెలియజేశారు. తదుపరి వైద్య శిబిరం మే 28వ తేదీన ఇదే పాఠశాలలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సహాయం అందజేస్తున్న దాత భాగ్యరాజుకి, వైద్య శిబిరం కోసం ఆర్థికసాయం అందజేసిన బామా.సుధాకర్‌రెడ్డికి, వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ కర్నాటి.రోహిత్, డాక్టర్ నక్కా. రవంత్‌లకు సంయుక్త సేవాసంస్థ చిరు సత్కారం చేశారు. కార్యక్రమంలో నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం నుంచి కామయ్య, క్రిష్ణా రావు, ఈ కార్యక్రమ దాత భాగ్యరాజు, సంయుక్త సేవా సంస్థ అధ్యక్షుడు సురేంద్ర, సంయుక్త సేవాసంస్థ వైద్య శిబిరం కమిటీ సభ్యులు సభ్యులు ఎం.అజిత్ బాబు, ఎం.చంద్రశేఖర్, ఎంవిఎన్.ప్రసాద్‌రావు, పి.వి. సాయి తేజ, జన విజ్ఞాన వేదిక సభ్యులు షేక్.ఖాధర్ బాషా, శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, ఎన్‌సిసి విద్యార్థులు వాలంటీర్స్‌గా సేవలందించారు.

'భవాని'కి అవార్డు అందజేత

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం ముంగమూరు రోడ్డు నేషనల్ హైవే పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం వ్యవస్థాపకురాలు కట్టిపల్లి భవానికి హైదరాబాదులో ఆర్ట్ ఆఫ్ లర్నింగ్ సంస్థ ఆదివారం అంతర్జాతీయ ఉత్తమ మహిళా అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సినీ డైరెక్టర్ నాగ బాల సురేష్, నటి లహరి శాలువా కప్పి కిరీటం నీ అలంకరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిడ్స్ ఆదరణ కేంద్రం కాకుండా సమాజ సేవా కార్యక్రమాల్లో భర్త సింహాద్రితో కలిసి పనిచేసినందుకు గుర్తింపు వచ్చిందని, మరెన్నో సేవా కార్యక్రమాల్లో ముందు ఉంటావని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ నాదముల రామారావు, సంస్థ సభ్యులు, భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సింహాద్రిరావు, తదితరులు పాల్గొన్నారు.

సంగ్రామ యాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-మర్రిపాడు

మాట్లాడుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ చేపట్టిన రెండో విడత మాదిగల సంగ్రామ పాదయాత్ర 12వ రోజు రాంపల్లి చేరుకొనగా, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు బొద్దుకూరి మహేష్ మాదిగ నేతృత్వంలో మొదలై నందవరం డిసిపల్లి గ్రామానికి చేరుకోగా ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూమార్చి 31న కలెక్టర్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తాము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే వర్గీకరణకు చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం నేటికీ 9 సంవత్సరాలు గడుస్తున్న వర్గీకరణ బిల్లు పెట్టకపోవడం మాదిగలను కేంద్ర ప్రభుత్వం మోసం చేయడమేనని ఆయన మండిపడ్డారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలో వర్గీకరణ బిల్లు పెట్టాలని లేదంటే బిజెపిని అడుగడుగునా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. అదేవిధంగా 31న జరిగే కలెక్టరేట్ ముట్టడికి జిల్లా నలుమూలల నుండిఅధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఎంఎస్‌పి సీనియర్ నాయకులు సోంపల్లి హజరత్ మాదిగ, నాగిపోగు రమేష్ మాదిగ, నల్లిపోగు అంకయ్య, నల్లిపోగు చిన్నయ్య, పోలిచర్ల రామయ్య, నల్లిపోగు శ్రీను, పోలిచర్ల శ్రీనివాసులు, బి.చంటియ్య, తిరపాలు, బి.బద్రినాథ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రచందనం రక్షణపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

అటవీ సంరక్షణ ఎర్రచందనం రక్షణ, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమంను కొత్తపల్లి బీట్‌లో నిర్వహించినట్లు అటవీశాఖ అధికారి టి.ఉమామహేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని సెక్షన్ కొత్తపల్లి బీట్‌లోని అటవీ అంచు గ్రామమైన కొత్తపల్లిలో శిబిరంను నిర్వహించారు. నెల్లూరు రెయిన్‌బో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌కు చెందిన ఆర్థోపెడిక్స్, గైనకాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగాల్లో నిపుణులు పాల్గొని 275 మంది వద్దులు ఉచిత వైద్యను అందించినట్లు తెలిపారు. అందులో భాగంగా మల్టీవిటమిన్ సిరప్ మాత్రలు పంపిణీ ఉచితంగా అందజేస్తామన్నారు. అనంతరం ఎర్రచందనం రక్షణ, అగ్ని ప్రమాదాల నుంచి అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ తదితర అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ వివేక్, డాక్టర్ అనిల్, డాక్టర్ శైలజ, డిఆర్ఒ శ్రీనివాసులు, ఎఫ్‌బిఒలు అశోక్ విజయకుమార్, లక్ష్మి ప్రసన్న, జె కె వి ప్రసాద్ పాల్గొన్నారు.

కింజరాపు, సోమిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ శాసనసభ్యులు బొల్లినేని వెంకటరామారావు ఆదేశాలతో కింజరాపు అచ్చెంనాయుడు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న మండల నాయకులతో ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ, టిడిపి ఇన్‌ఛార్జి బొల్లినేని వెంకట రామారావు ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెంనాయుడు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మండల నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించనున్నారు. ముందుగా టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసి ఇరువురు నేతలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి కేకు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. ఇటీవల జరిగిన ఎంఎల్‌సి శాసనమండలి కోటా శాసనసభ్యుల ఎన్నిక ల టిడిపి విజయాలు రాబోయే ఎన్నికల్లో టిడిపికి ఘన విజయానికి నిదర్శనమన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బొల్లినేని వెంకట రామారావు మళ్లీ చేస్తాను సభ్యులుగా తిరుగులేని ఘనవిద్యాలు సాధించడం అని ప్రతికార్యకర్త ఈ సంబరాలను బాణాసంచారాలతో ప్రతిగ్రామాన్ని జరుపుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో బొజ్జ నర్సింలు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ లక్ష్మీ, నరసయ్య, రియాజ్, ఓబుల్ రెడ్డి, రాజా, వెంకటస్వామి, మాలకొండయ్య, బ్రహ్మారెడ్డి, మాబాషా, సజిల్, ఖాదర్ బాషా, బాలకృష్ణ, పులి సంధాని, జల్సా వెంకటేశ్వర్లు, శివకృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కావలిలో జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కావలి : టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి శాసన సభ్యులు కింజరపు అచ్చెనాయుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిల జన్మదిన వేడుకలను ఆదివారం కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు నిర్వహించారు. అధిక సంఖ్యలో హాజరైన తెలుగుదేశం పార్టీ శ్రేణుల మధ్య భారీకేకును కట్, చేసి వచ్చిన వారందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ టిడిపి అతిరథ మహారథులైన ఇరువురికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

బాధిత రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-జలదంకి

మండల పరిధిలో బ్రాహ్మణక్రాక గ్రామంలో అకాలంగా కురిసిన వడగండ్ల వానతో అపారమైన పంటనష్టం కలిగిందని నష్టపోయిన చిన్న, సన్న కారు కౌలు రైతులను ప్రభుత్వం తక్షణమే ఆర్థికసాయం అందించాలని బ్రాహ్మణ క్రాక రైతులు ప్రభుత్వాన్ని ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ ఉన్నత, సివిల్ సప్లయి అధికారులను భారీ రైతాంగంతో తరలి వెళ్లి జిల్లా ఉన్నతాధికారులను కలుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నాయకులు మారెళ్ల బ్రహ్మారెడ్డి, ద్రోణాదుల రామకృష్ణారెడ్డి, వాకా శ్రీనివాసరెడ్డి, వంటేరు శేషారెడ్డి, పాజర్ల ఏసోబు, బండ్లమూడి ధనుంజయ, వట్టికాల వివి రమణయ్య, వట్టికాల వేణు, అరగల శ్రీను, చిట్టేటి చంద్రయ్య, రైతులు పాల్గొన్నారు.

పొదుపు సంఘాలతో సమావేశం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని మెప్మా ఆధ్వర్యంలో ఆదివారం 4వ వార్డు పొదుపు సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం వార్డు కౌన్సిలర్ కోడూరు కౌసల్యమ్మ నివాసంలో నిర్వహించారు. అనంతరం మెప్మా సిబ్బందిని వార్డు కౌన్సిలర్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ తమ పనిని గుర్తించి కౌసల్యమ్మ మేడం ఇంతగా అభిమానించి సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. మెప్మా సిబ్బంది పొదుపు మహిళలు పాల్గొన్నారు.

పెన్నానదిలో వ్యక్తి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-కోవూరు : పెన్నానదిలో పడి పశువుల కాపరి అయిన వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన కోవూరు మండల పరిధిలోని జమ్మిపాలెం వద్ద ఆదివారం చోటుచేసుకుంది. తోటపల్లి గూడూరు మండలం ఈదూరు గ్రామం గమల్లపాలెంకు చెందిన సుబ్రహ్మణ్య (56) అనే వ్యక్తి కోవూరు మండలంలోని జమ్మిపాలెంలో ఓ వ్యక్తి వద్ద పశువుల కాపరిగా పనికి చేరాడు. అయితే గత రోజు నుంచి సుబ్రహ్మణ్యం తిరిగి ఇంటికి రాలేదు. ఎక్కడ కూడా కనిపించకపోవడంతో యజమాని గ్రామస్తులతో కలిసి గాలించారు. ఈ క్రమంలో సుబ్రహ్మణ్యం మృతదేహం ఆదివారం పెన్నానదిలో తేలియాడుతూ కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పశువుల కాపరి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.